కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

# కరెంట్ కట్

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయకర్త పురుషోత్తంరెడ్డి

గద్వాల అర్బన్, అక్టోబర్ 25 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేసీఆర్ ఇచ్చిన ఉచిత కరెంట్‌ను కట్ చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయకర్త చిట్టెం పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ రైతులు ఇబ్బందులకు గురి కావొద్దని ఉద్దేశంతో ఉచితంగా 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఉచిత 24 గంటల కరెంటుతో రైతులు ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే మొట్టమొదటగా ఉచితంగా ఇస్తున్న కరెంట్‌ను కట్ చేస్తుందన్నారు. ఈ మధ్యనే కర్ణాటక రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన కరెంట్‌ను కట్ చేసి కేవలం 5 గంటలే ఇస్తున్నదని.. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆ తిప్పలు తెలంగాణ రైతులు పడొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటూ మంగళవారం జిల్లా కేంద్రంలో కర్ణాటక రైతులు నిరసన చేపట్టారని గుర్తు చేశారు. పొరుగు రాష్ట్రంలో చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏం అభివృద్ధి చేస్తుందని ప్రశ్నించారు. రైతులు మరోసారి ఆలోచించి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

## నేటి నుంచి ఎమ్మెల్యే బండ్ల ప్రచారం

కేటీదొడ్డి, అక్టోబర్ 25 : నేటి నుంచి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కేటీదొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు తెలిపారు. గురువారం ఉదయం 8గంటలకు మండలంలోని వెంకటాపురంలోని పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మండలంలోని కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.

# బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలి



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

- కృష్ణమోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- కాంగ్రెసోళ్లకు మాట తప్పడం అలవాటే..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి

ధరూరు, అక్టోబర్ 25 : అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి జ్యోతి పేర్కొన్నారు. ధరూర్‌తోపాటు జాం పల్లి గ్రామంలో ఆమె బుధవారం రాత్రి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బతుకమ్మలు, బొడ్డెమ్మలతో, యువత బైక్ ర్యాలీ, డోలు చప్పుళ్లతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కష్టాల కడలి నుంచి విముక్తి కలిగించిన ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని సూచించారు. యువత, పెద్దలు, మహిళలు, అవ్వల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలనలో కమీషన్లు తీసుకొని మనల్ని ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరవై ఏండ్ల పాలనలో కాంగ్రెస్ అత్తా పత్తా లేదని.. ఇప్పుడు ఆరు గ్యారెంటీలతో మనల్ని మోసం చేయడానికి వస్తున్నారని విమర్శించారు. అటువంటి వారి మాటలు విని మోస పోవద్దని సూచించారు. కాంగ్రెసోళ్లకు మాట తప్పడం అలవాటని.. సీఎం కేసీఆర్‌కు మాట నిలబెట్టుకోవడం అలవాటని స్పష్టం చేశారు. రైతు బంధు ఇచ్చిండు, రైతు బీమా ఇచ్చిండు, రెండు పంటలకు సాగు నీరిచ్చిండు, పంటను కొన్నడు, గురుకులాలు, కస్తూర్బాలు, మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేసిండు.. మన బిడ్డలు మన కండ్ల ఎదుటే చదివి ప్రయోజకులయ్యేలా చేశాడు. అటువంటి కేసీఆర్ మరోసారి ఆసరా రూ.5,016, రూ.400కే గ్యాస్, రైతుబంధు రూ.16వేలు, రూ.15లక్షల ఆరోగ్య బీమా, పేద మహిళకు రూ.3వేల భరోసా, సన్నబియ్యం అందించే రేషన్ పథకం.. ఇలా ఎన్నో పథకాలను మ్యానిఫెస్టోలో చేర్చారని వివరించారు. నియోజకవర్గం లో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా డబ్బులు తరలిస్తే చర్యలు

- గద్వాల టౌన్ ఏఎస్సై సుబ్బారెడ్డి

గద్వాల అర్బన్, అక్టోబర్ 25 : ఎవరైనా అక్రమంగా డబ్బులు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని గద్వాల టౌన్ ఏఎస్సై సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో కేంద్ర బలగాల సహకారంతో రైల్వే ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. ఈక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా డబ్బులు, మద్యం, ఇతర వస్తువులు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది శాంతన్న, కేంద్ర బలగాలు తదితరులు ఉన్నారు.



ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న సుబ్బా రెడ్డి

## కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్



కొండాపురంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు

కేటీదొడ్డి, అక్టోబర్ 25 : మండలంలోని కొండాపురం, పాతపాలెంలో బుధవారం కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. డప్పు సౌండ్‌తో గ్రామాల్లోని అన్ని వీధుల్లో తిరిగారు. ఎన్నికల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇబ్బందులు వస్తే 100కు కాల్ చేయాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

**గట్టు మండలంలో..**

గట్టు, అక్టోబర్ 25 : ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్(ఐటీబీపీ) మండలంలోని మాచర్ల, బలిగేరలో బుధవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించింది. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నందికర్ తదితరులు పాల్గొన్నారు.



మాచర్ల-బలిగేర రోడ్డుపై బలగాల ఫ్లాగ్‌మార్చ్



నందిన్నె చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

## సరిహద్దుల్లో వాహనాల తనిఖీ

కేటీదొడ్డి, అక్టోబర్ 25 : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి సరిహద్దులో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈక్రమంలో బుధవారం నందిన్నె చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. కేంద్ర బలగాలు రంగంలోకి దిగడంతో పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నారు. బుధవారం ఎక్సైజ్ సీఐ గోపాల్‌రెడ్డి, తాసీల్దార్ సరితారాణి సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డి, పోలీసులు చక్రవర్తి, కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

**చెక్‌పోస్ట్ తనిఖీ**

గట్టు, అక్టోబర్ 25 : బలిగేర చెక్‌పోస్ట్‌ను తాసీల్దార్ ధనుంజయ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. నగదు, మద్యం తరలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ గాజుల తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.




చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న తాసీల్దార్ ధనుంజయ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899

NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794